క్లుప్తంగా

అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

వీణవంక: మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు భాగస్వామ్యం, గ్రామీణ అంచనా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్ మాట్లాడుతూ.. పార్టిసిపేటర్ రూరల్ అప్రైజల్(పీఆర్ఏ) అనేది ఒక అంచనా, అభ్యాస విధానమని అన్నారు. ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి సంస్థలతో సంప్రదాయకంగా తీసుకున్న ప్రణాళికన్నారు. కార్యకలాపాలు 3 నుంచి 5 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు మేరీ, ప్రజ్ఞశ్రీ, షారోన్, పద్మజారెడ్డి, నీలిమ, మానస, రైతులున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



శంకరపట్నం: పంట రుణాలకు రూ.2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్ రైతుల ఖాతాలో సీఎం జమ చేశారని కేశవపట్నం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏవో వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, మండల అధ్యక్షుడు బస్వయ్య, మాజీ సర్పంచులు పద్మ, సదానందం, తిరుపతి, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో గుండె వైద్య నిపుణులుండాలి



రోగితో మాట్లాడుతున్న వెంకట్

జమ్మికుంట: ప్రస్తుతం జీవన శైలిలో మార్పుల వల్ల అనేకమంది మైనర్ గుండె నొప్పితో మృతి చెందుతున్నారని, హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండె వైద్య నిపుణులుంటే పేదలకు సౌకర్యంగా ఉంటుందని ప్రముఖ సామాజిక కార్యకర్త, జెన్ ప్యాక్ట్ గోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రులు కనీస వసతులకు నోచుకోవడం లేదని, వైద్యం విషయమై వ్యవస్థలో నిర్లక్ష్యం వహించడం సరి కాదన్నారు.

బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతు



రామడుగు: రామడుగు నుంచి షానగర్ వెళ్లే(తాటి వనం) బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతు చేపట్టాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు ఆదేశాలు జారీ చేయగా.. శనివారం బ్రిడ్జి మరమ్మతు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, మాజీ వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్, నాయకులు బొమ్మరవేని తిరుపతి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, వడ్లూరి రాజేందర్, గోనేపల్లి రాజయ్య, శ్రీకాంత్‌గౌడ్, పర్శరాములుగౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

'ప్రవీణ్‌కుమార్‌ను విమర్శిస్తే ఊరుకోం'

హుజూరాబాద్: గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై రాష్ట్ర మంత్రులు చేసిన వ్యాఖ్యలు సరికావని, మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బక్కశెట్టి హరీశ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని పాఠశాలల బంద్ పాటించారు. కేపీపీఎస్ మండల కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.
హుజూరాబాద్: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శనివారం బంద్ చేయించారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాముయాదవ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సందీప్ మాట్లాడారు. రోహిత్, రాహుల్, నితీశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.
శంకరపట్నం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ నాయకులు బంద్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో భోజనం చేసిన విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ ఆరోపించారు. కేశవపట్నం మోడల్ స్కూల్, కేశవపట్నం, కన్నాపూర్ తదితర ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



హుజూరాబాద్: పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలోని 30 మంది విద్యార్థులు ఇన్నోవేషన్ మారథాన్ ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక రంగంలో హెల్త్, వెల్ బీయింగ్ సస్టేనేబుల్ డెవలప్‌మెంట్ విభాగానికి సంబంధించిన ప్రాజెక్టుకు దరఖాస్తు చేసుకోగా 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

నైపుణ్య శిక్షణ పనులు పరిశీలన



జమ్మికుంట: పట్టణంలోని దుబ్బ మల్లికార్జున దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు శనివారం పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలడిగి తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో భీమేశ్, అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ఒగ్గుడోలు, బోనాల కోలాటం



గంగాధర: భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్రంలోని భవానిపాట్నాలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న 2024 సంవత్సర జాతీయ గిరిజన, జానపద, సంప్రదాయ నృత్య మహోత్సవంలో తాడిజర్రి గ్రామానికి చెందిన మల్లికార్జున ఒగ్గు కళా సేవాసమితి అధ్యక్షుడు ఈర్ల మహిపాల్ ఆధ్వర్యంలో ఒగ్గుడోలు, బోనాల కోలాటం ప్రదర్శనిచ్చారు. కళా ప్రదర్శకులను తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రశంసించారు. గుంట మహేందర్, గణేశ్, గడ్డం రాము, గంగశంకర్, మ్యాకల ప్రశాంత్, లాస్య, అనిత, కనకమ్మ, మల్లీశ్వరి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మించాలని ఆందోళన



సూపర్‌వైజర్‌తో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

శంకరపట్నం: కేశవపట్నం బైపాస్ రోడ్డులో కాలువ నిర్మించాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారి నిర్మాణంలో తాడికల్ నుంచి కేశవపట్నం మీదుగా మొలంగూర్ క్రాస్ వరకు బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నారు. కేశవపట్నం గ్రామంలోకి వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మాణం చేపడుతుండగా అడ్డుకట్ట వేశారు. పొలాల్లో నీరు నిలిచి కేశవపట్నం, కరీంపేట గ్రామస్తులతోపాటు తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లోని కొన్ని గ్రామాల ప్రజలు ప్రధాన రోడ్డుపైకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై నీరు నిలుస్తోందని, పనులు సాగనివ్వమని ఆందోళన చేయడంతో.. సమాచారమందుకున్న కంపెనీ ఇంజినీర్ అక్కడికెళ్లారు. ఆయనతో వాదనకు దిగారు. కాలువ నిర్మించకుంటే పొలాల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతాయని అన్నారు. నీరు నిలువకుండా కాలువ ఏర్పాటు చేస్తామని కంపెనీ ఇంజినీర్ హామీతో ఆందోళన విరమించారు.



పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

చొప్పదండి: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేశారు. రుక్మాపూర్ శివారులోని గురుకుల విద్యాలయ సందర్శనకు వెళ్తున్న రవిశంకర్ రుక్మాపూర్ మాజీ సర్పంచ్ ఇంటికి చేరుకోగా.. పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రామడుగు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి ఈశ్వర్‌తో కలిసి ఆయన గురుకుల విద్యాలయాన్ని శనివారం సందర్శించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు ఆయన వెంట ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కూడా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. సుంకె మాట్లాడుతూ.. హాస్టళ్లలో సరైన వసతులు, నాణ్యమైన ఆహారం లేని కారణంగా విద్యార్థులు మృతిచెందుతున్నారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

జమ్మికుంట: జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో కొత్తపల్లి, జమ్మికుంటకు రైల్వే ప్లాట్‌ఫాంల మీదుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైల్వే జనరల్ మేనేజర్‌కు డీఆర్‌యూసీసీ మెంబర్ అనుమాస శ్రీనివాస్ వినతిపత్రాన్ని పంపించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగులకు విరమణ తప్పదు

రామడుగు: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, వారు ఉద్యోగ కాలంలో చేసిన సేవలు మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతాయని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. దేశరాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనాల రవీందర్ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ఆవరణలో శనివారం జరిగింది. మాజీ సర్పంచ్ కోల రమేశ్, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయాలి

హుజూరాబాద్: సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా అన్నారు. సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సామాజిక ఆవిష్కరణలు సరళమైన జీవితం అనే అంశంపై కళాశాల డైరెక్టర్ కందుకూరి శంకర్ అధ్యక్షతన సదస్సు జరిగింది. కళాశాల సెక్రటరీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, కళాశాల ఐఐసీ ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రశాంత్‌కుమార్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు సృజన, వంశీకృష్ణ, అభిషేకర్‌రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు

చొప్పదండి: మున్సిపాలిటీకి మంజూరైన పదిహేనో ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తీర్మానాలు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు తెలిపారు. చైర్‌పర్సన్ అధ్యక్షతన శనివారం మున్సిపాలిటీ పాలకవర్గం సాధారణ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. గచ్చు బావి నుంచి మున్సిపాలిటీ కార్యాలయం పక్కన గల వాటర్ ప్లాంటుకు రూ.2.15లక్షలతో పైపులైన్ వేయనున్నట్లు తెలిపారు. శ్మశాన వాటిక వద్ద రూ.లక్షతో వైకుంఠ రథం పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐడెంటి కార్డులతోపాటు మంకీ క్యాపులు అందిస్తామని అన్నారు. ముఖ్య కూడళ్లలో లిట్టర్ బిన్స్ ఏర్పాటుకు కొనుగోలు చేస్తామన్నారు. రూ.30వేలతో కరెంటు పోల్ ఏర్పాటు చేసేందుకు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మేనేజర్ ప్రశాంత్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన రాంపూర్ యువకుడు



తల్లిదండ్రులతో సంజయ్

హుజూరాబాద్: రాంపూర్ గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు–మణెమ్మ కుమారుడు సంజయ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



చొప్పదండి: రైతు పండుగకు హాజరైన రైతులు



మానకొండూర్: సీఎం ప్రసంగం వీక్షిస్తున్న రైతులు

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో వంశీకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో సాయిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.
మానకొండూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ ముగింపు ఉత్సవాల సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, రవీంద్రాచారి, సంపత్‌గౌడ్, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.
హుజూరాబాద్: పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల రైతు వేదిక కార్యాలయంలో మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న రైతు పండుగ వేడుకను రైతులు, కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్‌కుమార్, లంకదాసరి లావణ్య, మేకల తిరుపతి, యేముల పుష్పలత తదితరులు న్నారు.
జమ్మికుంట: మహబూబ్‌నగర్ జిల్లా అమిస్థాన్‌పూర్‌లో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమాన్ని తనుగుల గ్రామంలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో ఖాదర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రదర్శించారు. రైతులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మానకొండూర్: ప్రతిజ్ఞ చేస్తున్న దళితులు



చొప్పదండి: హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు



గంగాధర: సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ తదితరులు

పౌరహక్కుల దినోత్సవం

మానకొండూర్: రంగపేటలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఆర్ఐ సతీశ్ హాజరై మాట్లాడారు. కులమతాలకతీతంగా ప్రజలందరూ కలిసి ఉండాలన్నారు. గ్రామస్తులు, అంబేడ్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.
చొప్పదండి: గుమ్లాపూర్‌లో శనివారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి మానవ హక్కులపై తహసీల్దార్ నవీన్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ వివరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆర్ఐ మోహన్‌రెడ్డి, బత్తుల లక్ష్మినారాయణ, గోలి శ్రీనివాస్‌రెడ్డి, కోలపురి అంజయ్య, అభినవ్, హన్మంతు, చంద్రయ్య, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.
శంకరపట్నం: మొలంగూర్ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్వే నంబర్ 703లో 16.32 గుంటల భూమిని పేదలకు ప్రభుత్వం అందిస్తే ఇందిరమ్మ ఇళ్లు దళితులు కొందరు నిర్మించుకున్నారని, మిగతా భూమి ఆక్రమణ గురైందని సమావేశంలో అంబేడ్కర్ సంఘం నాయకులు ఆరోపించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, ఎంపీవో ప్రభాకర్, ఏఎస్సై సుధాకర్, అంబేడ్కర్ సంఘం నాయకులు సతీశ్, సుధీర్, రమేశ్, భద్రయ్య, శ్రీనివాస్, గణేశ్ తదితరులున్నారు.
చిగురుమామిడి: ముదిమానిక్యం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఆర్ఐ సంతోష్‌కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహ అధికారి మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఏఈవో ప్రణయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబ్దీన్, అంబేడ్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
గంగాధర: తాడిజర్రి గ్రామంలో శనివారం రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామ సమస్యలపై చర్చించారు. తహసీల్దార్ అనుపమరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీటీఎల్ఎఫ్ మండల అధ్యక్షుడిగా నరేశ్



గంగాధర: టీటీఎల్ఎఫ్ మండల అధ్యక్షుడిగా రంగరావుపల్లి గ్రామానికి చెందిన మానాల నరేశ్‌ను ఫోరం ఫౌండర్ మాసం రత్నాకర్ నియమించారు. నరేశ్ మాట్లాడుతూ.. ప్రయివేటు లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానన్నారు.



హుజూరాబాద్: హుజూరాబాద్ నుంచి కనుకులగిద్దె గ్రామానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా మలుపులున్నాయి. మలుపుల వద్ద ఏపుగా పిచ్చి చెట్లు పెరిగి ఎదురుగా వస్తున్న వాహనాలు కానరావడం లేదు. హెచ్చరిక బోర్డు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బాపురెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ, హుజూరాబాద్, సెల్ నం.: 9440818421

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై భారతి

చిగురుమామిడి: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మంచి విద్యావంతులు కావాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్సై భారతి కోరారు. శనివారం బొమ్మనపల్లి విజ్‌డమ్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై శ్రీకాంత్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీలి శ్రీనివాస్, కరస్పాండెంట్ కంది సంధ్య, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ నిరోధకతపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ప్రిన్సిపాల్ ఇందిరాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లారెడ్డి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

నిరుపేదలకు భూమివ్వాలి



తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందిస్తున్న దళితులు

జమ్మికుంట: శంభునిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బంచరాయి సర్వే నంబర్ 308లోని ప్రభుత్వ భూమిని భూమి లేని నిరుపేద దళితులకివ్వాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులల నరేశ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రమేశ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. శంభునిపల్లి గ్రామ పరిధిలో కుష్టు వ్యాధితో బాధపడుతున్న వారి కుటుంబాలు జీవించేందుకు రిహాబిటేషన్‌కు ప్రభుత్వం వ్యవసాయం చేసుకునేందుకిచ్చిందన్నారు. కొందరున్నారని, మరికొందరు వ్యాధి తగ్గడంతో వెళ్లిపోయారని, మిగులు భూమిని దళిత సామాజికవర్గానికివ్వాలని కోరారు. కొత్తూరి రాజేల్లయ్య, రాసపల్లి పోచయ్య, కొత్తూరు నరసయ్య, రాసపల్లి రాజు, కోత్తూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మండల విద్యాధికారి రామయ్య

గన్నేరువరం: ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారి రామయ్య అన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రధానోపాధ్యాయులతో గన్నేరువరంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలన్నారు.
చొప్పదండి: పాఠశాలల్లో తయారు చేసిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వడ్డించే ముందు విద్యార్థుల కమిటీ, ఉపాధ్యాయులు రుచి చూడాలని ఎంఈవో దీక్షితుల శ్రీనివాస్ కోరారు. మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం నిర్వహించారు.

దుస్తులు పంపిణీ



దుస్తులు అందిస్తున్న తహసీల్దార్

గంగాధర: తాడిజర్రి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుస్తులను తహసీల్దార్ అనుపమరావు శనివారం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

హుజూరాబాద్: కాట్రపల్లి గ్రామంలో డిసెంబర్ 2న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.